RNI No.APTEL/2011/38267

# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

సంపుటి : 16 సంచిక : 008 శుక్రవారం 10-07-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

## స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు రాష్ట్ర గవర్నర్ ప్రశంసలు

### స్టాళ్లను సందర్శించి ఉత్పత్తులను కొనుగోలు చేసిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లను రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం సందర్శించి, మహిళల కృషిని అభినందించారు. గ్రామీణ పేదరిక నిర్మూ లన సంస్థ,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ,వ్యవసాయ శాఖ,ఉద్యా నవన శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లలో ప్రదర్శించిన వివిధ ఉత్పత్తులను గవర్నర్ ఆసక్తిగా పరిశీలించారు. మహిళలు స్వయంగా తయారు చేసిన ప్రతి ఉత్పత్తి గురించి అడిగి తెలుసుకుంటూ, వాటి తయారీ విధానం,నాణ్యత,మార్కెటింగ్ అవకాశాలపై వారితో ముచ్చ టించారు.ఈ సందర్భంగా మిల్లెట్లతో (చిరుధాన్యాలు) తయారు చేసిన ఆహార ఉత్పత్తులు, చేతితో నేసిన వస్త్రాలు, స్వచ్ఛమైన నెయ్యి, వంట నూనెలు, ఇతర విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులను పరిశీలించి ప్రశంసించారు. మహిళల శ్రమకు ప్రోత్సాహం గా పలు ఉత్పత్తులను స్వయం గా కొనుగోలు చేశారు.

అలాగే ప్రసిద్ధ వరంగల్ దరీ స్టాల్‌ను సందర్శించి, దరీల ప్రత్యేకత, తయారీ ప్రక్రియ,వాటి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవకాశాల గురించి నిర్వాహ కులను అడిగి తెలుసుకున్నా రు. దరీ ఉత్పత్తుల నాణ్యతను కొనియాడుతూ వాటిని కూడా కొనుగోలు చేసి మహిళా కళాకారులను ప్రోత్సహించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా తయారవుతున్న నాణ్యమైన ఉత్పత్తులకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందని, ఇలాంటి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని గవర్నర్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్ర మంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,శాసనమండలి డిప్యూ టీ చైర్మన్ బండ ప్రకాష్, గవర్న ర్ కార్యదర్శి దాన కిషోర్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,సిపి శ్వేతా,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు..** హన్మకొండలోని ఎన్ఐటీకి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎన్ పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.





## గ్రామ గ్రామాన సత్సంగాల నిర్వహణ

### ఇంటింటికి శ్రీరామ హృదయ కలశాలు

### శ్రీశ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామి





ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

అపర రామానుజునులైన శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి 70వ పుట్టినరోజుని పురస్కరించుకొని ఉభయ తెలుగు రాష్ట్రాలలో గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేపట్టినట్లు శ్రీశ్రీశ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామి వారు వెల్లడించారు. పెద్దపెల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు గురించి వివరించారు.

లోక కళ్యాణ అర్థం చిన్న జీయర్ స్వామి వారి పుట్టినరోజు పు రస్కరించుకొని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రతి గ్రామ గ్రామాన సత్సంగాలు నిర్వహిస్తూ ప్రతిరోజు భజనలు, పారాయణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక ప్రణాళికను రూపొందించినట్టు వివరించారు. ముఖ్యంగా పల్లె పల్లెన శ్రీరామ హృదయ రామ కలశాలను ఇంటింటికీ పంపించే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు .రాముని హృదయం గల ఈ కలశాలు మార్మూల ప్రాంతాలలో సైతం భక్తులు తీసుకువ స్తూ ఇంటింటికి తిరిగి భక్తులచే బియ్యపు గింజలను కలశాలలో వేయిస్తారని, అలా సేకరించిన బియ్యం గింజలను ఆ గ్రామ ఆలయంలోని అర్చకుడికి ఇచ్చి భగవంతునికి నివేదన చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీరామ కలశాన్ని ముట్టుకొని భక్తులు తరించి పోయే ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం తీసుకోవాలన్నారు. మీ గ్రామాలలోకి వచ్చే కలశాలను దైవ స్వరూపాలుగా భావించి పూజించాలని చెప్పారు. ఆషాడ శుద్ధ పౌర్ణమి నుంచి అమావాస్య వరకు జూలై 29 నుంచి 15 రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్లో కూడా ఈ కార్యక్రమమే నిర్వహిస్తామని స్వామి వారు వెల్లడించారు.

అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పండ్లు పంపించేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రతినిధులు జువ్వాడి భాస్కరరావు సుజాత, కంది విజయ్ రెడ్డి , సాదుల సుగుణాకర్ సునీత, మండల రాజు,హరిప్రియ, మూల రమాదేవి, స్వప్న, ఉమ్మారెడ్డి ,అశోక్ రావు, రఘునందన్ రావు చంద్రశేఖర రావు, అర్చకులు కొండపాక సత్యనారాయణ కాండూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సిసి 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ప్రత్యేక సమావేశం..

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

దేశానికి సేవ చేయడం ప్రధాన కర్తవ్యమని మరియు సమా జంలో తగిన గుర్తింపు ఉండడం ద్వారా సాయం చేయగలుగుతామని 9వ తెలంగాణ బెటాలియన్ కల్నల్ జయంత గారు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. నగరంలోని ప్రైవేట్ పాఠశాల లో ఎన్సిసి విద్యార్థుల సమా వేశం గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో దేశభక్తి పట్ల అవగాహన పెంపొందిం చాలని మరియు వారికి ఉ న్నటువంటి విధులను, పలు హక్కులను ఎటువంటి ఇబ్బంది గందరగోళం లేకుండా చక్కగా నిర్వర్తించాలని ఆమె తెలిపారు.విద్యార్థులకు ఎన్సిసి కార్యకలాపాల పట్ల విస్తృత అవగాహన కల్పిం చడం చాలా అవసరమైనదని, తద్వారా వారికి దేశభక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఏ ఎన్ ఓలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పర్యటనలో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), వరంగ ల్‌కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాకి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఘన స్వాగతం పలి కారు.

ఈ సందర్భంగా గవర్నర్ కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆయన కు ఆత్మీయ స్వాగతం తెలి పారు.అనంతరం గవర్నర్‌తో మర్యాదపూర్వకంగా సమావే శమై,వరంగల్ ప్రాంత అభి వృద్ధి, విద్యా రంగ పురోగతి, ప్రజా సంక్షేమానికి సంబంధిం చిన పలు అంశాలపై సంక్షిప్తం గా చర్చించారు.అలాగే కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాం గుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి కూడా ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## సీసీ నిఘాతో నేరాలకు చెక్

### రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకుంటే రూ.25 వేల ‘రహవీర్’ బహుమతి: సీపీ గౌష్ ఆలం



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని సైదాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలు, కొరపల్లి గ్రామంలోని ఐదు సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. కమిషనరేట్ పరిధిలో ప్రతి గ్రామం, పట్టణం సీసీ నిఘా పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో మరో 700 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జమ్మికుంట పట్టణ, రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు సీపీ బహుమతులు అందజేశారు.

అనంతరం జమ్మికుంటలో నిర్వహించిన అవగాహన సదస్సులో విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం పెరుగుతున్న నేపథ్యంలో యువత అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. గేమింగ్ అలవాట్లతో ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తీవ్ర మానసిక సమస్యలకు గురవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, వాటికి దూరంగా ఉండి క్రీడలు, విద్యపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్--100కు తెలియజేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీపీ సూచించారు. ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం ‘రహవీర్’ పథకం కింద రూ.25 వేల నగదు బహుమతి అందిస్తోందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన సైదాబాద్ సర్పంచ్ రాజారామ్, కొరపల్లి సర్పంచ్ మధుసూదన్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలను సీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట సీఐ రామకృష్ణ, రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్, ఎస్సైలు ఆవుల తిరుపతి, స్వాతి, క్రాంతి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా కూరగాయల విత్తనాల పంపిణీ..

ప్రత్యక్ష సాక్షి పోలవరం

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకా లను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి ఇంటా పౌష్టి కాహార భద్రతను పెంపొందించే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ పోలవరం జిల్లా ఆధ్వ ర్యంలో ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ చేశారు. గురువారం నాడు రంపచోడవరం మండలం ఊట్ల గ్రామంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) సేకరించి పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి పోలవరం జిల్లా బిజెపి అధ్య క్షులు ఈక బుల్లి కొండలు దొర ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక మహిళలకు మరియు రైతులకు ఉచితంగా విత్తన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా బిజెపి అధ్యక్షులు ఈక బుల్లి కొండలు దొర మాట్లాడుతూ రసాయన రహిత, స్వచ్ఛ మైన కూరగాయలను ప్రతి ఒక్కరూ తమ ఇంటి పెరట్లోనే పండించుకునేలా ప్రోత్సహించ డానికే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మార్కెట్లో లభించే కల్తీ, పురుగుమందుల కూర గాయల వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నా రని, ఇంటి వద్దే చిన్నపాటి తోటలను పెంచుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జనతా వారిది జిల్లా కన్వీనర్ కుండ్ల కృష్ణారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజం ముత్యాల దొర, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తుర్రం బాబురావు దొర తదితరులు పాల్గొన్నారు.



**LOST OF PASSPORT**

ENAGANDULA SHEKAR S/o ENAGANDULA RAJAMALLU R/o 2-25/1, LAXMIPOOR, GOLLAPALLY (M) JAGTIAL (D) 505532, T.S., I have lost my original Passport bearing no.M8643898 date of issue 05-05-2015, date of expiry 04-05-2025 issued at Hyderabad. While traveling my home Laxmipoor to Gollapally mandal anybody found please contact 9502169588. (advt.)

# నటనకు ప్రత్యేక కోటను కట్టిన కోట

## జూలై 10.. కోట శ్రీనివాస రావు జయంతి



తెలుగు సినిమా చరిత్రలో కొంతమంది నటులు తమ అభినయ పటిమతో, ప్రత్యేక శైలితో, పాత్రలకు ఊపిరి పోసే నైపుణ్యంతో శాశ్వత గుర్తింపు పొందారు. అలాంటి నటుల్లో కోట శ్రీనివాసరావు అగ్రగణ్యులు. మూడు దశాబ్దాలుగా తెలుగు చిత్రసీమలో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్, హాస్య నటుడు, నాయక పాత్రలలోనూ తనదైన ముద్ర వేసిన అద్భుత నటనా శిరోమణి ఆయన. 750కి పైగా చిత్రాల్లో విభిన్నమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన కోట, తాపత్రయంగా కాక తపస్సుగా నటనను అర్థం చేసుకుని, ఆరాధించి, ప్రతి పాత్ర లోనూ కొత్త ప్రయోగాలు చేసి, నటనకు ఒక కోటను కట్టిన వారు. కోట శ్రీనివాసరావు 1942 జూలై 10న కృష్ణా జిల్లాలోని కంకిపాడు గ్రామంలో జన్మించారు. చిన్నతనం లోనే నాటకాల పట్ల ఆసక్తితో రంగస్థలంపై నటనను అభ్యసించారు. ఉద్యోగంగా స్టేట్ బ్యాంకులో పని చేసిన ఆయన, నటన పట్ల ఉన్న వ్యామోహం వదలకుండా, రాత్రిపూట నాటకాలకు, స్వతంత్ర ప్రదర్శనలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ రంగస్థల అనుభవమే ఆయనను వెండితెరపై అజరామర నటుడిగా మలిచింది.

తెలుగు సినిమా రంగంలోకి ఆయన ప్రవేశం 1978లో 'ప్రాణం ఖరీదు' చిత్రంతో జరిగింది. మొదట చిన్న చిన్న పాత్రలతో ప్రారంభమైన ఆయన ప్రస్థానం, 1985లో 'ప్రతిఘటన' చిత్రంలోని నికృష్టమైన విలన్ పాత్రతో మలుపు తిరిగింది. అప్పటి నుంచి ఆయన నటించిన ప్రతి చిత్రంలో ప్రత్యేకత, ప్రజ్ఞ స్పష్టంగా కనిపించాయి. కోట నటనలో నాటకీయతకు, సహజత్వానికి మధ్య సుమధుర సమతుల్యత ఉంటుంది. ఆయన సంభాషణ పఠనం... స్పష్టతతో, భావ వ్యక్తీకరణలో, పటుత్వంతో శ్రోతలను తడబడేలా చేస్తుంది. హాస్యానికి కొత్త ఉప మానం ఇచ్చిన ఆయన, బాబు మోహన్‌తో చేసిన ద్వి పాత్రలలో పలు సినిమాలు నవ రసాలకు ఊత మిచ్చాయి. కామెడీ, క్రూరత, కుయుక్తి, సమవేదన -- అన్ని భావాలను ఆయన అత్యద్భుతంగా పోషించ గలిగిన మేటి నటులు. 'ఆహా నా పెళ్లంట!', 'ఖైదీ నంబర్ 786', 'శివ', 'యమలీల', 'మనీ', 'గాయం', 'బొమ్మరిల్లు', 'అత్తడు', 'లీడర్', 'అత్తారింటికి దారేది', 'రక్త చరిత్ర' వంటి ఎన్నో చిత్రాలలో ఆయన నటన ప్రేక్షకుల మదిలో నిలిచి పోయింది. ఒక్కో పాత్ర ఒకో కోణాన్ని, ఒక్కడే చేయగల నైపుణ్యాన్ని సూచించాయి.

కోట రాజకీయ ప్రస్థానమూ ప్రశంసనీయమే. 1999లో భారతీయ జనతా పార్టీ తరఫున విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ విప్‌గాను పనిచేశారు. సినిమా ద్వారా వచ్చిన లోక జ్ఞానం ఆయనను ప్రజా జీవితం లోనూ సేవాకర్తగా నిలిపింది. అయితే తరువాత రాజకీయాల నుండి నిష్క్రమించారు. సినీ రంగంలో చేసిన సేవలకు గాను ఆయనకు ఎన్నో గౌరవాలు, పురస్కారాలు లభించాయి. 2015లో భారత ప్రభుత్వం ఆయనకు 'పద్మశ్రీ' పురస్కారాన్ని ప్రకటించింది. తొమ్మిది నంది అవార్డులతో పాటు, ా××పీూ అవార్డు, ఇతర రాష్ట్రస్థాయి గౌరవాలు కూడా పొందారు. తెలంగాణ ప్రభుత్వం ఆయనకు 'రఘుపతి వెంకయ్య అవార్డు' ప్రకటించి సత్కరించింది.

అయితే 2025 జూలై 13న కోట శ్రీనివాసరావు అనారోగ్య కారణాలతో తుదిశ్వాస విడిచారు. 83 ఏళ్ల వయసులో తెలుగు సినీ ప్రేక్షకులు ఓ విలక్షణ నటుడిని కోల్పోయారు. ఆయన మరణం తెలుగు చిత్రసీమకు తీరని లోటు. కోట చేసిన ప్రతి పాత్ర, ప్రతి సంభాషణ, ప్రతి హావ భావం -- ఇవన్నీ నటనకే నిధులు. ఆయన పాత్రల జ్ఞాపకాలు తెలుగువాళ్ల భావజాలంలో చిరకాలం నిలిచి ఉంటాయి. అభినయ పాఠశాలలకే ఆదర్శంగా నిలిచే నటనామూర్తి కోట శ్రీనివాసరావు జీవితం, వారసత్వం భారతీయ నటనకే ఒక విలువైన అధ్యాయం.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

# ప్రజాసమస్యలు పరిష్కరిస్తేనే రాజకీయ మైత్రి..

## పేదలకు పట్టాలిచ్చి ప్రజాపాలనగా నిరూపించుకోండి..

## సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

రాష్ట్రంలో ప్రజాసమస్యలు పరిష్కరిస్తేనే కాంగ్రెస్ తో కమ్యూనిస్టుల రాజకీయ మైత్రి కొనసాగుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం హనుమ కొండ జిల్లా పరిధిలోని గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి నగర్ లో ఇండ్ల కూల్చివేత జరిగిన ప్రాంతాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి పల్లా వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో కాల్చివేయబడిన సురవరం సుధాకర్ రెడ్డి భవన్ తో పాటు వందలాది పేదల గుడిసెలను పరిశీలించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చా లని,పేదలు వేసుకున్న గుడిసె లకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు..

సిఎం రేవంత్ రెడ్డి గతంలో ముఖ్య మంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాగా ప్రజల మనసుల్లో నిలిచి పోవాలంటే పేదల గురించి ఆలోచించాలని సూచించా రు. పేదలకు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి రాగానే వారి గూడును కూల్చి వేయడం దుర్మార్గమని అన్నా రు. ఐదేళ్ల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గుడిసెలు వేసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కూల్చి వేయడమేమిటని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు ఎప్పుడూ ప్రజల పక్షమే ఉంటారని, కాంగ్రెస్ మిత్రుత్వం కొనసాగాలంటే పేదల సమస్య లు పరిష్కరించాల్సిందేనని స్పష్టం చేశారు.

కమ్యూనిస్టులు పోరాటం చేస్తే మేం అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల తరుపున తాము చేస్తున్న పోరాటంలో పట్టాలు ఇచ్చి మాట నిల బెట్టుకోవాలని సూచించారు. గుండ్ల సింగారంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి తమది ప్రజా పాలనగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకోవాలని అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేదలకు భూములు, గృహ వసతి కోసం కమ్యూనిస్టులే నిరంతరం పోరాడుతున్నారని గుర్తు చేశారు. నిరుపేదలు ఎంతో ఆశతో కాంగ్రెస్‌కు ఓట్లేసి గెలిపిస్తే, నేడు వారి ఇండ్లను కూల్చి రోడ్డున పడేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు.

# వైభవంగా శ్రీ సాయిబాబా దేవాలయం 17వ వార్షికోత్సవ వేడుకలు..





ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలోని స్వప్న కాలనీలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సుప్రభాత శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయ 17వ వార్షికోత్సవమహోత్సవాలను గురువారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగ నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి సాయిబాబా ను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు.

ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, విశేష అభిషేకం, పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, ప్రత్యేక అర్చనలు, హోమాలు, మంగళహారతులు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, మహామంగళహారతి తర్వాత భక్తులందరికీ మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధన నాయక దామోదర్ రావు, కాంగ్రెస్ నాయకుడు అమ్మిరీశెట్టి తిరుపతి హాజరై స్వామివారినిదర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సాయిబాబాను ప్రార్థించినట్లు తెలిపారు. వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు మాటేటి కృష్ణప్రియ--సంజీవ్, ఎడవెల్లి భారతి--రాంరెడ్డి, మాదూరి అరుణ--ప్రసాద్, చకిలం రమాదేవి--సత్యనారాయణ, జూలూరి సునీతారాణి--అశోక్, వెంగళదాస్ రజని--శ్రీధర్, యెల్లెంకివిజయ--వైకుంఠం,ముస్త్యాలలావణ్య--నాగేశ్వర్, కట్ల శారద--సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వేదపండితులు బ్రహ్మశ్రీ ఉప్పరమల్యాల లక్షణశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించగా, కార్యక్రమ నిర్వహణను బ్రహ్మశ్రీ గూడ రమేష్ శర్మ చేపట్టారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు సుల్తానాబాద్ ఐపీఎస్ విద్యార్థులు..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

పెద్దపల్లి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహించిన అండర్-17 బాల, బాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థులు డి ప్రియదర్శిని, వై సమన్విత, బి మణికంఠ మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు వికారాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లా తరఫున పాల్గొననున్నట్లు కోచ్ బొల్లి సత్యనారాయణ తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఎంపికైన విద్యార్థులను గురువారం అభినందించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారని, రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, సతీష్, జ్యోతి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# రెడ్ క్రాస్ సొసైటీ అభివృద్ధికి 1,00,116 విరాళం అందజేసిన. కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి.. గవర్నర్ మరియు సంక్షేమ శాఖ మంత్రి సమక్షంలో చెక్కు అందజేత..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అభివృద్ధికి, అక్కడ చికిత్స పొందుతున్న తలసే మియా బాధితుల వైద్య సేవల నిమిత్తం హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తమ ఉదారతను చాటుకున్నా రు. ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ తరపున రూ. 1,00,116/- (అక్షరాలా లక్షా నూట పద హారు రూపాయలు) వారు విరాళంగా అందజేశారు. హనుమకొండ జిల్లా పర్యటనలో భాగంగా తెలం గాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా,రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ పరిధిలోని బ్లడ్ బ్యాంక్, తలసేమియా కేంద్రా న్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలు, బ్లడ్ బ్యాంక్‌లోని రక్త నిల్వలు మరియు సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇతర మానవతా సేవా కార్య క్రమాలను క్షుణ్ణంగా పరిశీలిం చారు. ఈ అధికారిక కార్యక్ర మంలో పాల్గొన్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి.. గవర్నర్ మరియు మంత్రి వర్యుల సమక్షంలో విరాళానికి సంబంధించిన చెక్కును రెడ్ క్రాస్ ప్రతినిధులకు బహూక రించారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో రక్తం కొరతతో, తలసేమియా లాంటి వ్యాధులతో బాధపడు తున్న చిన్న పిల్లలకు, నిరుపేద లకు రెడ్ క్రాస్ సొసైటీ అంది స్తున్న మానవతా సేవలు అమూల్య మైనవని కొనియా డారు. సంస్థను మరింత బలోపేతం చేసేందుకు, వైద్య సేవలను విస్తరించేందుకు తమ వంతు బాధ్యతగా ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ విరాళం అందించినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికా రులు మరియు రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ (సర్) ఫారాల ప్రక్రియ వెంటనే సమర్పించండి..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ఎన్నికల ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియలో భాగంగా ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఎస్ఐఆర్ ఫారాన్ని తప్పనిసరిగా నింపి సమర్పించాల్సి ఉందని సంబంధిత అధికారుల సమాచారం ప్రకారం జూలై 24 చివరి గడువు. గడువు ముగిసిన తర్వాత మరో అవకాశం ఉండకపోవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారని అంతేకాకుండా ప్రస్తుతం సమర్పించిన ఫారాలను అధికారులు పరిశీలిస్తూ ఏవైనా పొరపాట్లు లేదా వివరాల్లో లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారు. కాబట్టి చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే ఫారాలను పూర్తి చేసి అందజేయడం మంచిదని

నిర్లక్ష్యం చేస్తే ఓటరు జాబితాలో పేరు,చిరునామా ఇతర వివరాలకు సంబంధించిన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉ ందని అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ఎస్ఐఆర్ ఫారాలను వెంటనే నింపి సమర్పించాలని ఈ సమాచారాన్ని మీ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మీకు తెలిసిన అన్ని వాట్సాప్ గ్రూపుల్లో ఫార్వర్డ్ చేసి ప్రతి ఓటరికి చేరేలా సహకరించాలని సంబంధిత అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐఆర్ పై బీఆర్ఎస్ పార్టీ నేతలతో సమావేశమైన కేటీఆర్ సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం

ఎమ్. లక్ష్మీ - ప్రత్యక్ష సాక్షి కూకట్ పల్లి

మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ నేతలతో సమావేశమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఎస్ఐఆర్ పై ప్రజల నుంచి వస్తున్న అభ్యంతరాలు, అలాగే పార్టీ పరంగా చేయాల్సిన సూచనలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమావేశం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, మరియు ఎస్ఐఆర్ కమిటీ నేతలు హాజరయ్యారు.




# యదేచ్ఛగా గుడుంబా అమ్మకాలు అరికట్టాలని బస్తీవాసులు డిమాండ్..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణం దొరల బంగ్లా ప్రాంతంలో గుడుంబా విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని,దీంతో స్థానిక ప్రజల జీవన విధానం దెబ్బతింటోందని బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అక్రమ కార్యకలాపాలను వెంటనే అరికట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆబ్కారీ శాఖతో పాటు జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. గురువారంనాడు దొరల బంగ్లా ప్రాంతంలో నిర్వహించిన సమావేశంలో పలువురు బస్తీవాసులు పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు గొర్రె రామచందర్, కనకం రవీందర్, బచ్చలి సురేందర్, బత్తుల సరిత మాట్లాడుతూ దాదాపు గత 25 ఏళ్లుగా ఈ ప్రాంతంలో గుడుంబా తయారీ,విక్రయాలు కొనసాగుతున్నాయని పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పు రాలేదని పేర్కొన్నారు. అక్రమ గుడుంబా విక్రయాలను ప్రోత్సహిస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గుడుంబా మత్తుకు బానిసలవుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, నిరుపేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

గత రెండేళ్లలోనే గుడుంబా సేవించి అనారోగ్యానికి గురై 15 మంది ప్రాణాలు కోల్పోయినరని కుటుంబ పెద్దలను కోల్పోయిన అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని యువత గుడుంబా వ్యసనానికి ఆకర్షితులవడం ఆందోళనకర విషయమని, ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లో మరిన్ని కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయే ప్రమాదం ఉ ందని మహిళలు, చిన్నారులు ఈ పరిస్థితుల వల్ల తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్నారని దొరల బంగ్లా ప్రాంతంలో గుడుంబా తయారీ కేంద్రాలు, విక్రయ స్థావరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, తరచూ ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఆబ్కారీ శాఖను బస్తివాసులు కోరారు. అక్రమ మద్యం తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బస్తివాసులు సంపత్, వెంకటేశ్వర్లు, బాసాని శ్రీనివాస్ స్థానికులు, మహిళలు యువకులు పాల్గొన్నారు. గుడుంబా నిర్మూలనకు ఐక్యంగా పోరాడాలని నిర్ణయించారు.



## బూడిద గుమ్మడికాయలను అంత తేలిగ్గా

# తీసిపారేయకండి..

### వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

గుమ్మడికాయల్లో మనకు రెండు రకాల కాయలు అందుబాటులో ఉంటాయన్న విషయం విదితమే. సాధారణ గుమ్మడికాయలను అందరూ తింటారు. కానీ బూడిద గుమ్మడికాయలను మాత్రం కేవలం దిష్టి తీయడానికి లేదా గుమ్మం వద్ద దిష్టి తగలకుండా కట్టేందుకు మాత్రమే ఉపయోగిస్తారు. వాస్తవానికి బూడిద గుమ్మడికాయ కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బూడిద గుమ్మడికాయతో జ్యూస్ తయారు చేసి రోజూ తాగితే అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. అలాగే దీంతో వంటకాలను కూడా చేసి తినవచ్చు. 100 గ్రాముల బూడిద గుమ్మడికాయను తింటే అందులో 96 శాతం నీరే ఉంటుంది. 17 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. 4 గ్రాముల పిండి పదార్థాలు, 3 గ్రాముల ఫైబర్, 1 గ్రాము ప్రోటీన్లు ఉంటాయి. అలాగే వీటిలో విటమిన్లు సి, బి1, బి2, బి3, బి5, బి6లతోపాటు క్యాల్షియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, మెగ్నిషియం, జింక్, మాంగనీస్ అధికంగా ఉంటాయి.

**బరువు తగ్గేందుకు..:** బూడిద గుమ్మడికాయల్లో 96 శాతం మేర నీరే ఉంటుంది కనుక ఈ కాయలను తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా శరీరానికి చల్లదనం లభిస్తుంది. శరీరంలో ఉండే వేడి పోతుంది. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ సమస్య రాకుండా ఉంటుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంలో ఉంటాయి. దీంతో శరీరం యాక్టివ్‌గా, చురుగ్గా ఉంటుంది. బూడిద గుమ్మడికాయలతో మనకు చాలా తక్కువ క్యాలరీలు లభిస్తాయి. పైగా ఫైబర్ ఉంటుంది కనుక దీన్ని తిన్నా లేదా జ్యూస్‌ను తాగినా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్నవారు బూడిద గుమ్మడికాయను తింటుండాలి. దీంతో బరువును తగ్గించుకోవచ్చు. బరువు నియంత్రణలో ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..:** బూడిద గుమ్మడికాయల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ కాయలను తింటే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. ఈ కాయలు సహజసిద్ధమైన ఆల్కలైన్ స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందువల్ల శరీరం లేదా జీర్ణాశయంలో అధికంగా ఉండే ఆమ్లాలను బయటకు పంపుతాయి. బూడిద గుమ్మడికాయలు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఈ కాయలను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా చూస్తుంది. ఈ కాయలను తింటే అనేక రకాల బి విటమిన్లు లభిస్తాయి. ఇవి మన శరీరానికి శక్తి నిరంతరం అందేలా చూస్తాయి. దీంతో శరీరం చురుగ్గా ఉంటుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. యాక్టివ్‌గా ఉంటారు. తీవ్రమైన అలసట, నీరసం సైతం తగ్గిపోతాయి.

**మానసిక ఆరోగ్యానికి..:** బూడిద గుమ్మడికాయ మెదడుపై రిలాక్స్ ఫీలింగ్ ను కలగజేస్తుంది. అందువల్ల ఈ కాయలను తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఈ కాయలను తింటే శరీరంలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్, కిడ్నీలు డిటాక్స్ అవుతాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలను శరీరం సులభంగా బయటకు పంపుతుంది. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి. ఇలా బూడిద గుమ్మడికాయలతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ కాయలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

## 'అయ్యో.. పాపం!'



కార్తికేయ నాలుగో తరగతి చదువు తున్నాడు. ఆదివారం కావటంతో ఆలస్యంగా నిద్ర లేచాడు. గమనించిన తల్లి పెరట్లో మొక్కలకు నీళు పట్టమని పురమాయించింది. కార్తికేయ అయిష్టంగా పెరట్లోకి వెళ్లాడు. అక్కడ నీళ్లు వృథాగా పోతున్నాయి. వెంటనే పంపుకు పైపు తగిలించి మొక్కలకు నీళ్లు పట్టసాగాడు. కార్తికేయ నీళ్లతో సరదాగా ఆడుకుంటూ మొక్కలకు నీళ్లు పెడుతున్నాడు. ఇంతలో తన దృష్టి ఒకచోట పడింది. అక్కడ ఓ బుజ్జి వానపాము భూమిలోంచి బయటకు రావటానికి ప్రయత్నిస్తున్నది. కార్తికేయ ఆసక్తిగా దాన్ని గమనించసాగాడు. చివరకు అది విజయం సాధించింది. భూమి మీదకు రాగానే దానికి అంతా కొత్తగా కనిపించింది. మెల్లగా అటూఇ టూ పాకటం ప్రారంభించింది. అలా పాకుతూ చెట్టు కిందకు చేరింది. అక్కడే వున్న చీమలు, బుజ్జి వానపామును గుర్తించాయి. ఆహారం దొరికిందని ఆనందంతో వానపాము దగ్గరకు వచ్చాయి. దానికి ఏమీ అర్థం కాలేదు. చీమలన్నీ మూకుమ్మడిగా వానపాము మీద దాడిచేశాయి. వానపాము బిత్తరపోయింది. బాధతో శరీరాన్ని కదిలి స్తూ తప్పించుకోవాలని చూసింది. కానీ దాని వల్ల కాలేదు. భూమిలోకి వెళ్లాలని చూసింది. కానీ సాధ్యం కాలేదు. చీమలు కుట్టటంతో బాధతో మెలికలు తిరగసాగింది. బుజ్జి వానపాము పరిస్థితి కార్తికేయను కదిలించింది. దానిని రక్షించాలని నిర్ణయించుకున్నాడు. ఇంతలో మెరుపులాంటి ఆలోచన వచ్చింది. తన చేతిలో వున్న నీళ్ల పైపును వానపాము వైపు మళ్లించాడు. అంతే.. నీళ్ల ధాటికి చీమలన్నీ వానపామును వదిలి తలో దిక్కుకు పోయాయి. వానపాము బతుకు జీవుడా అనుకుంటూ భూమి లోపలికి పరుగు తీసింది. దానిని రక్షించానన్న ఆనందంతో కార్తికేయ తన పనిలో నిమగమయ్యాడు.

## పొట్టలో అసౌకర్యంగా ఉండి

# విరేచనాలు అవుతున్నాయా..?

### ఈ చిట్కాలను పాటించండి..!



వర్షాకాలంలో సహజంగానే మనకు జీర్ణ సమస్యలు అధికంగా వస్తుంటాయి. ఇందుకు అనేకే కారణాలు ఉంటాయి. ఎక్కువగా కలుషిత ఆహారం తినడం లేదా నీళ్లను తాగడం వల్ల మనకు పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. కొందరికి విరేచనాలు ఎడతెరిపి లేకుండా అవుతూనే ఉంటాయి. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన వంట ఇంట్లో ఉండే పదార్థాలతోనే అత్యంత సహజసిద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఈ పదార్థాలను ఉపయోగిస్తే పొట్టలో ఏర్పడే అసౌకర్యం తొలగిపోవడమే కాదు విరేచనాలు కూడా ఆగిపోతాయి. అలాగే ఇతర జీర్ణ సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.

అల్లం..: అల్లంలో యాంటీఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణాశయ గోడలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి. దీంతో పొట్టలో ఏర్పడే అసౌకర్యం తగ్గిపోతుంది. అలాగే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అల్లాన్ని తీసుకుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. చిన్న అల్లం ముక్కను 2కప్పుల నీటిలో వేసి ఒక కప్పు నీరు అయ్యేవరకు మరిగించాలి. అనంతరం ఆనీళ్లను వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే అందులోకాస్త తేనె కలిపి తాగేయాలి. ఇలా రోజుకు 2 సార్లు తాగితే మంచి ఫలితం ఉంటుంది. అలాగే చిన్న అల్లం ముక్కను నోట్లో వేసుకుని నేరుగా అలాగే నమిలి తినవచ్చు. భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసంసేవిస్తున్నా కూడా ఫలితం ఉంటుంది. జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం అద్భుతంగా పనిచేస్తుంది.

పుదీనా ఆకులు..: పుదీనా ఆకుల్లో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణాశయ గోడలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి. దీంతో పొట్టలో ఏర్పడే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్ బయటకు వెళ్లిపోతుంది. వికారం తగ్గుతుంది. కొన్ని పుదీనా ఆకులను నోట్లో వేసుకుని నమిలి మింగవచ్చు. లేదా పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా రోజుకు 2 నుంచి 3 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. అన్ని రకాల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అలాగే జీలకర్ర కూడా ఈ సమస్యలకు అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల జీలకర్రను తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గిపోతాయి. జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగుతుండాలి. లేదా ఒక గ్లాస్ మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి వేసి కలిపి తాగుతున్నా కూడా ప్రయోజనం ఉంటుంది.

బేకింగ్ సోడా, నిమ్మరసం..: బేకింగ్ సోడా సహజసిద్ధమైన అంటాసిడ్ మాదిరిగా పనిచేస్తుంది. ఇది జీర్ణాశయంలో అధికంగా ఉత్పత్తి అయ్యే యాసిడ్ల ప్రభావాన్ని తగ్గిస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, గుండెల్లో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఏర్పడే అసౌకర్యం తొలగిపోతుంది. అలాగే నిమ్మరసం యాసిడ్ స్వభావాన్ని కలిగి ఉన్నప్పటికీ ఇది పొట్టలోకి చేరితే భిన్నంగా పనిచేస్తుంది. అందువల్ల ఈ రెండింటి మిశ్రమం పొట్టలో ఏర్పడే అసౌకర్యాన్ని తొలగిస్తుంది. ఒక గ్లాస్ నీటిలో అర టీస్పూన్ బేకింగ్ సోడా, సగం నిమ్మ చెక్క రసాన్ని పిండి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని రోజుకు ఒకసారి సేవించాలి. ఇలా చేస్తుంటే పొట్టలో ఏర్పడే అసౌకర్యం నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా అజీర్తి తగ్గిపోతుంది. దీని వల్ల విరేచనాల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఇలా పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే వర్షాకాలంలో వచ్చే జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

## ఆ అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లకు నెయ్యి విషంతో సమానమట..!



భారతీయ వంటకాల్లో చాలావరకు నెయ్యితో చేసేవే ఉంటాయి. స్వీట్స్ నుంచి టిఫిన్స్ వరకు ప్రతీది నెయ్యితో తినేవాళ్లు ఎక్కువగా ఉంటారు. నెయ్యితో ఆహారానికి అదనపు రుచి వస్తుంది. పప్పు, పచ్చడి, చపాతీ ఇలాఏదైనా సరే నెయ్యిలేకుండాతినేందుకు చాలామంది ఇష్టపడరు. వాస్తవానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. కానీ కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు మాత్రం నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆ అనారోగ్య సమస్యలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.. వాస్తవానికి నెయ్యిలో ఎన్నో పోషకాలుంటాయి. నెయ్యి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అందాన్ని కూడా పెంచుతుంది. అయితే గుండె, మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా వాడొద్దని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే నెయ్యిలో ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయని అంటున్నారు. అదేవిధంగా జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా నెయ్యిని తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్యాస్, అజీర్ణం లాంటి సమస్యలతో బాధపడు తున్నవారు నెయ్యిని ఎక్కువగా తినకూడదని అంటున్నారు. జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా తింటే ఆ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయని హెచ్చరిస్తున్నారు. రక్తపోటు (బీపీ) సమస్యలు ఉన్నవాళ్లు కూడా నెయ్యిని దూరం పెట్టాలని నిపుణలు సలహా ఇస్తున్నారు. నెయ్యిలోని కొవ్వు ఆమ్లాలు రక్తపోటును పెంచుతాయని చెబుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం లాంటి సమస్యలు ఉన్నప్పుడు నెయ్యిని తినకపోవడమే మంచిదని అంటున్నారు. ఇక అధిక బరువు ఉన్నవాళ్లు, బరువు తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉండాలని చెబుతున్నారు. నెయ్యి ఎక్కువగా తింటే మరింత బరువు పెరిగిపోతారని నిపుణులు అంటున్నారు. నెయ్యిలో కాలరీలు కూడా ఎక్కువగా ఉంటాయని, అందువల్ల బరువు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మధుమేహం సమస్య ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో ఉండే కొవ్వుల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి షుగర్ పేషెంట్స్ నెయ్యికి దూరంగా ఉండాలని అంటున్నారు.

# ఐటీపీ అంటే ఏమిటి?

మా బాబుకు ఏడు సంవత్సరాలు. హుషారుగానే ఉంటాడు. కాళ్ల మీద మచ్చలు వస్తే హాస్పిటల్‌కి వెళ్లాం. మా బాబుకు 'ఇమ్యూన్ థ్రాంబోసైటోపీనిక్ పర్‌ప్యురా' (ఐటీపీ) ఉందని నిర్ధారించారు. తనకు జ్వరం వంటి సమస్యలేవీ లేవు. బాగానే ఆడుకుంటున్నాడు. అన్ని పనులూ చేస్తున్నాడు. ఈ మచ్చలు బ్లీడింగ్ అని డాక్టర్ చెప్పారు. అదే తగ్గిపోతుందని భరోసా ఇచ్చారు. రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య తక్కువగా ఉంటే డెంగ్యూ వంటి ఇన్‌ఫెక్షన్లు వస్తే ప్రమాదం కదా%ా% ఏం చేయాలి? డాక్టర్‌కు చూపించారు. పరీక్షలు చేయించారు. వ్యాధి నిర్ధారించారు. మీరు చెప్పే లక్షణాల ప్రకారం.. ఆ సమస్య ఐటీపీ అవ్వడానికే ఆస్కారం ఉంది. మీరు కొన్ని వారాలుగా ఉన్న సమస్య అన్నారు. డెంగ్యూ లాంటి ఇన్‌ఫెక్షన్‌లో కూడా రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. జ్వరంతో నీరసపడతారు. క్రమంగా ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. తర్వాత క్రమంగా పెరుగుతాయి. డెంగ్యూలో వేరే రక్త కణాలు కూడా తగ్గుతాయి. అటువంటి లక్షణాలు ఏవీ ఉన్నట్టు మీరు రాయలేదు. కొన్ని వారాలు ఉంది కాబట్టి కంప్లీట్ బ్లడ్ కౌంట్ చూసి.. అందులో ప్లేట్‌లెట్స్ ఎలా ఉన్నాయి? ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాల సంఖ్య ఎలా ఉందో లెక్కిస్తారు. ఇప్పటికే డాక్టర్‌కు చూపించారు. కాబట్టి ఆ అవసరం లేదు. దాదాపు తొంభై శాతం మంది పిల్లల్లో ఐటీపీ దానంతట అదే తగ్గిపోతుంది. ఒక పది శాతం మందిలో ఎక్కువ రోజులపాటు%ా% అంటే దాదాపు ఆరు నెలలు దాటి ఉంటుంది. దీనిని 'క్రానిక్ ఐటీపీ' అంటారు. చాలామంది పిల్లలకు వైద్యం అవసరం ఉండదు. ప్లేట్‌లెట్స్ కణాలకు వ్యతిరేకంగా కొన్ని ప్రొటీన్లు మన శరీరంలో తయారవుతాయి. ఆ ప్రొటీన్లు ఏదైనా ఇన్‌ఫెక్షన్ బారినపడినప్పుడు రక్తంలోని ప్లేట్‌లెట్స్‌ని తింటాయి. ఐటీపీ బాధితుల్లో



ఉన్న కొద్దిపాటి ప్లేట్‌లెట్స్ బాగానే పనిచేస్తాయి. ఈ సమస్య ఉన్నప్పుడు తక్కువ పరిమాణంలో రక్తస్రావం (పర్‌ప్యుర) అవుతుంది. అంతేతప్ప ఇంకేమీ కాదు. కొన్నిసార్లు చిగుళ్ల నుంచి రక్తస్రావం కావొచ్చు. విరేచనంలో కూడా రక్తం పడొచ్చు. అరుదుగా కొందరిలో అధిక రక్తస్రావం అవుతుంది. ఇది కొంత ప్రమాదకరం. ముక్కులోంచి కూడా బ్లీడింగ్ వస్తుంది. ఇవన్నీ ఐటీపీ సమస్య హెచ్చరికలు. పిల్లలకు ఈ సమస్య ఉంటే బడిలో టీచర్లకు ముందే చెప్పాలి. అకస్మాత్తుగా రక్తస్రావం అయితే చూసుకుంటారు. నొప్పులు నివారించే మందులు వాడకూడదు. అనారోగ్య సమస్యతో డాక్టర్ దగ్గరకు పోయినప్పుడు ఐటీపీ ఉందని ముందుగా చెప్పాలి. ఐటీపీ సమస్య ఆరు నెలలకు పైగా ఉంటే ఎముక మజ్జ (బోన్ మారో) పరీక్ష చేయించాలి. డాక్టర్ చెప్పిన విధంగా చేస్తూ, వైద్యుల సూచనలు పాటిస్తూ ఉండాలి.

# డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత..

## రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

మత్తు పదార్థాల నిర్మూలనను ప్రజా ఉద్యమంగా మార్చి, డ్రగ్స్ రహిత భారత్ -- డ్రగ్స్ రహిత తెలంగాణ సాధనకు ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపు నిచ్చారు. గురువారం హనుమకొండ ఐడీఓసీ (కలెక్టరేట్)కు చేరుకున్న గవర్నర్‌కు ప్రజాప్రతిని ధులు,జిల్లా కలెక్టర్లు, ఉన్నతా ధికారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన "నషా ముక్త్ భారత్ అభియాన్ -- డ్రగ్స్ రహిత తెలంగాణ" కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల దుష్పరిణా మాలను వివరిస్తూ రూపొందిం చిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్ర మంలో ప్రతి ఒక్కరు భాగస్వా మ్యులు కావాలని చేపట్టిన సంతకాల సేకరణలో గవర్నర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు.అనంతరం విద్యార్థు లు, యువత, అధికారులు, ప్రజలతో కలిసి "నషా ముక్త్ భారత్" ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ నిర్మూలనకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా తెలంగాణ ఎక్సైజ్, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, పోలీస్, జిల్లా మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నాషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ నుండి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరకూ నిర్వహించిన ర్యాలీని రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన "నషా ముక్త్ భారత్ అభియాన్" సామాజిక చైతన్య ఉద్యమంగా మారాలని అన్నారు. మత్తు రహిత సమాజ నిర్మాణం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి కుటుంబం, ప్రతి సమాజం, ప్రతి వ్యక్తి బాధ్యత అని స్పష్టం చేశారు."మా ఇంట్లో మత్తు పదార్థాలకు చోటు లేదు" అనే సంకల్పాన్ని ప్రతి కుటుంబం చేసుకుంటే సమాజం మొత్తం మత్తు రహితంగా మారుతుం దని గవర్నర్ పేర్కొన్నారు. మార్పు ఎప్పుడూ మన నుంచే ప్రారంభం కావాలని, ప్రతి ఒక్కరూ ముందుగా తాము మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజాన్ని కూడా ఆ దిశగా నడిపించాలని సూచించారు.దేశ భవిష్యత్తు అయిన యువత అత్యధిక సంఖ్యలో ఈ ఉద్యమంలో భాగస్వాము లు కావాలని పిలుపునిచ్చిన గవర్నర్, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా మత్తు వ్యసనాలకు దూరంగా ఉంచ వచ్చని అన్నారు. "ఆటలు ఆడించండి...మత్తును పార దోలండి" అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేయాలని సూచించారు.తాను గవర్నర్‌గా ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో "ఆటలు ఆడించండి -- మత్తును తరిమికొట్టండి -- హిమాచల్‌ను కాపాడండి" అనే నినాదంతో విజయవంతంగా ప్రజా చైతన్యం కల్పించామని గుర్తుచేసిన ఆయన, అదే స్ఫూర్తితో తెలంగాణలోనూ ప్రతి జిల్లాలో ఈ ఉద్యమాన్ని విస్తరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో చొరవ చూపు తున్న ముఖ్యమంత్రి నేను అభినందనలు తెలియజేస్తు న్నాను. మన జిల్లా మత్తు రహిత జిల్లాగా, తెలంగాణ మత్తు రహిత రాష్ట్రంగా, భారత్ మత్తు రహిత దేశంగా అవతరించేందుకు ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. "నా దేశాన్ని మత్తు రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు నా శక్తి మేరకు సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాను" అనే ప్రతిజ్ఞతో ముందుకు సాగాలని గవర్నర్ కోరారు.రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, దేశాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా "నషా ముక్త్ భారత్ అభియాన్" దేశవ్యాప్తంగా విజయవం తంగా కొనసాగుతోందని అన్నారు.అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రం గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలి పారు.డ్రగ్స్ నిర్మూలనలో కేవలం ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా విద్యార్థులు, యువ త, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జిడబ్ల్యుఎంసి 16వ డివిజన్ నూతన అధ్యక్షులు ఎం.డి. జానీ..



ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

పరకాల నియోజకవర్గం, జాన్ పాక గ్రామానికి చెందిన ఎండి జాని గ్రేటర్ వరంగల్ మున్సిప ల్ కార్పొరేషన్ 16వ డివిజన్ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకం గా కలుసుకున్నారు.ఈ సంద ర్భంగా నూతన అధ్యక్షులు ఎండి జాని.. డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలి పారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందు కు ధన్యవాదాలు తెలియజేస్తూ 16వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ల డానికి శాయశక్తులా కృషిచేస్తా నని, ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే సంకల్పంగా పని చేస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ గణపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

గండి రామారం ఎత్తిపోతల పథకం ద్వారా అతి త్వరలోనే వేలేరు మండలానికి గోదావరి జలాలు తీసుకువచ్చి రెండు పంటలకు సాగు నీరు అంది స్తానని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు.వేలేరు మండలం శాలపల్లి, లక్ష్మీ తండా, బంగ్లాపల్లి, గొల్లకిష్టంపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు.ఈ సందర్భంగా శాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్లు, గ్రామ మహిళా సమాఖ్య భవనం అలాగే లక్ష్మీ తండాలో ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్లను ప్రారంభించారు. బంగ్లాపల్లి లో ఇందిరమ్మ ఇండ్లు, గొల్లకిష్టంపల్లిలో సిసి రోడ్లు, గ్రామ పంచాయతీ భావనానాన్ని ప్రారంభించారు. అనంతరం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో వేలేరు మండలానికి సంబందించిన 11మంది కళ్యాణ లక్ష్మి -షాదీ ముబారక్ లబ్ధిదారులకు 11లక్షల 01వెయ్యి 276రూపాయల విలువగల చెక్కులను అలాగే 20మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 5లక్షల 87వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు.




అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శాలపల్లిపై ఉన్న ప్రత్యేక అభిమానంతో పైలెట్ గ్రామంగా తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నేను ఎమ్మెల్యే ఎన్నికైన ఈ రెండున్నర ఏళ్లలోనే ఒక్క శాలపల్లి గ్రామంలోనే 4కోట్ల పైచిలుకు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడిం చారు. నియోజకవర్గంలో గత 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి ఎం చేశాడో ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఏనాడూ అభివృద్ధిని పట్టించుకోలేదని, పనులు, పదవులు, పథకాలు కూడా అమ్ముకున్న వ్యక్తి గత ఎమ్మెల్యే అని ఆరోపించారు. పని చేయని వారిని, పని చేసే వారిని ఒకే రకంగా చూడవద్దని ప్రజలను కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుల అక్రమ అరెస్టు..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ జిల్లాలో గవర్నర్ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుల అక్రమ అరెస్టు మైనార్టీ ఖాదీఖానా నిర్మాణం కోసం 25 గుంటల స్థలం కేటాయించిన బీఆర్ఎస్ ప్రభుత్వ. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ స్థలాన్ని తిరిగి తీసుకున్న వైనం. నిరసనగా కొంతకాలంగా ప్రభుత్వ అధికారులను కలుస్తూ వినతిపత్రాలు అందించిన ఫలితం శూన్యం ఈ నేపథ్యంలో గవర్నర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు..

ఈ సందర్భంగా నాయకులు కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు.మైనారి టీలకు కేటాయించిన స్థలాన్ని తిరిగి మైనారిటీలకు కేటాయిం చాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో నాయీముద్దీన్ మసూద్, మహమూద్, జుబేర్, తౌసిఫ్, ఇస్మాయిల్, తదితరు లు పాల్గొన్నారు.

# వరంగల్ కమిషనరేట్లో ముగిసిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

గత మూడు రోజుల నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామూనూరు పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ గురువారం ఘనంగా ముగిసాయి. మూడురోజుల నిర్వహించిన ఈ డ్యూటీ మీట్‌లో జోనల్ పరిధిలో వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు, మహబుబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు కంప్యూ టర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ప్రొపెషన్ ఫోటో మరియు వీడియోగ్రాఫీల్లో విభాగాల్లో పోటీపడ్డారు. ఇందులో ప్రతిభ కనబరిచన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ అధికారుల చేతుల మీదుగా పతాకాలను అంద జేసారు. ఇందులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగానికి 13 గోల్డ్ మెడల్స్ సహా మొత్తం 28 పతకాలను సాధించారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం 12, మహబూ బాబాద్ జిల్లాకు 13 , ఖమ్మం 9 పతకాలను సాధిం చారు. ఇందులో రాణించిన పోలీస్ అధికారులు త్వరలో మల్కాజిగిరి కమిషనరేట్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొంటారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇలాంటి డ్యూటీ మీట్‌ల ద్వారా వృత్తి నైపుణ్యాన్ని సాధించ వచ్చని, కఠోర సాధన చేస్తే కేవలం వృత్తి నైపుణ్యంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కబరచవచ్చని. ముఖ్యంగా వృత్తి నైపుణ్యం సాధించడం ద్వారా విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిళ్ళ అదిగమించవచ్చని, జోనల్ స్థాయిలో కబరిచిన ప్రతిభనే రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ అధికారు లకు సూచించారు. విజయ వంతంగా ఈ పోటీలను ముగించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినంద నలు తెలియజేసారు.ఈ పోటీలను ఈ కార్యక్రమ ములో, అదనపు డిసిపిలు శ్రీనివాస్, బాలస్వామి, ఏసిపిలు, సురేంద్ర , డి. ఎస్పీలు శ్రీనివాస్ , సాంబరాజు, ఆర్.ఐలు సతీష్ , ఇన్స్పెక్టర్లు, క్రాంతి కుమార్ఎ, విశ్వేశ్వర్ఐ, ఎస్ . ఐ విజయ్ కుమార్ , ఆర్.ఎస్.ఐ శ్రవణ్ కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు మంత్రికి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ





ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

వరంగల్ పర్యటనలో భాగంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్‌కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా కి, అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

# రాష్ట్ర గవర్నర్‌ను... మరియు ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రినీ మర్యాదపూర్వకంగా కలిసిన హనుమకొండ డీసీసీ అధ్య క్షులు,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా మరియు ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకం గా కలుసుకున్నారు. హనుమ కొండలోని నేషనల్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న గవర్నర్ మరియు మంత్రి వర్యులకు, ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శాలు వాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, కుడా పరిధిలోని పట్టణ ప్రగతి పనులకు సంబం ధించిన అంశాల రిపోర్ట్ బుక్ ను అందించారు.

# బంగారు పెద్దమ్మ తల్లికి మహిళతో కుంకుమ పూజ కార్యక్రమం..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లామెట్‌పల్లి బంగారు పెద్దమ్మ ఆలయంలో గురువారం 16వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈరోజు బంగారు పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు పంచామృతతో ప్రత్యేక అభిషేకము హోమము అనంతరం పెద్ద ఎత్తున మహిళతో కుంకుమ పూజ కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదర అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది..

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కం బాబు యామా గణేష్ లోలకు సురేష్ తోకల గంగ నరసయ్య తోకల వెంకటేష్ జట్ట వేణి రమేష్ మారంపల్లి సాయిలు జక్కం శేఖర్ శివ ధర్మయ్య నరసయ్య భూమయ్య డాక్టర్ ఆనంద్ బాబు దంపతులు అర్జున్ తదితరులు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com